Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 1 | సంచిక : 131 | హైదరాబాద్ | మంగళవారం | 23.01.2024 | పేజీలు : 1 | రూ 4/-

SPECIAL EDITION

## ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ శకటం

**తెలంగాణ వీణ , డైనమిక్ :** దాదాపు మూడు సంవత్సరాల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో తెలంగాణా శకటం ప్రదర్శనకు చోటు దక్కింది. 2015, 2020 సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరమే తెలంగాణా శకటానికి అవకాశం దక్కింది. ఈ సంవత్సరంతో పాటు వచ్చే మరో రెండేళ్ల పాటు కూడా తెలంగాణా శకటం ప్రదర్శనకు అనుమతి లభించింది. నిరంకుశ విధానాలు, రాజరిక, ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా తెలంగాణాలో ఎన్నో ప్రజా ఉద్యమాలు వచ్చాయి. దీనిలో భాగంగా కొమరం భీం, రాంజీ గోండు, చాకలి ఐలమ్మ తదితర పోరాట యోధులు ఎందరో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వయం పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణకై తమ తమ పంథాలో పోరాటాన్ని చేశారు. ఈ స్వీయ పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రపంచానికి తెలియ చేసే విధంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలో ప్రదర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాతో శకటాన్ని రూపొందించాం.

2లో



## బాబుకు బ్యాడ్ లక్.. చేతులెత్తేసిన పీకే..!!

**తెలంగాణ వీణ , డైనమిక్ :**ఆంధ్రప్రదేశ్ లో రాబోయే ఎన్నికల గురించి ఎప్పుడూ ఏదో ఒక విషయం హాట్ టాపిక్ ఆ మారుతూనే ఉంటుంది. ముఖ్యంగా ఎవరు ఎవరితో కలిసినా కూడా ఈ విషయం చర్చనీ అంశంగా మారేలా కనిపిస్తోంది. ఇటీవల చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ ఇతర నేతలతో వైఎస్ షర్మిల కలవడంతో





చాలామంది పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.. చంద్రబాబు నాయుడు ఈసారి ఎలాగైనా అధికారంలోకి

2లో

## హైదరాబాద్ వాసులకు మరో గుడ్ న్యూస్..

**తెలంగాణ వీణ , డైనమిక్ :** హైదరాబాద్ వాసులకు త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. మెట్రో రైలు విస్తరణకు త్వరలోనే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.



ట్రాఫిక్ బాధల నుంచి హైదరాబాదీలకు విముక్తి కల్పించడానికి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే మెట్రో విస్తరణ పనులపై దృష్టి పెట్టారు.

2లో

## ఎన్నికల్లో పోటీపై నటుడు పృథ్వీరాజ్ సంచలన కామెంట్స్

**తెలంగాణ వీణ , డైనమిక్ :** వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై నటుడు పృథ్వీరాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "నేను ఎన్నికల్లో పోటీ చెయ్యను. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వదిలిన బాణం నేను. మార్చిలో ఎన్నికల ప్రచారానికి వస్తాను. డ్యాన్సులు, సినిమాలు, కలెక్షన్లు, డిస్ట్రిబ్యూటర్ల గురించి మాట్లాడేవాళ్లు మినిస్టర్లా. ప్రాజెక్టుల గురించి అంబటి రాంబాబుకు అసలు తెలుసా. ఎప్పుడైనా ప్రాజెక్టుల గురించి అంబటి రాంబాబు మాట్లాడారా.. ఎప్పుడూ మూడు పెళ్లిలు.. రెండు చోట్ల ఓటమి గురించే మాట్లాడారు" అంటూ నటుడు పృథ్వీరాజ్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.

**పవన్ పెళ్లిళ్ల వల్ల పోలవరం ఆగిందా?...**

"లోకేష్ వద్ద రెడ్ డైరీ ఉంది... నా దగ్గర పీఆర్ డైరీ ఉంది.. ఆ డైరీ బయటకు తీస్తా" అంటూ హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు చేసుకోవడం వలన పోలవరం ప్రాజెక్టు ఆగిందా... అభివృద్ధి నిలిచిపోయిందా అని ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరు చెప్పి.. అసలు రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. శ్రీకాకుళం దగ్గర నుంచి శ్రీకాళహస్తి వరకు తనను వాడుకుని వదిలేసిన అధికార పార్టీ.. సమాధానం చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

**రాబోయే ఎన్నికల్లో అద్భుతంగా ప్రజల తీర్పు..**

వైఎస్ షర్మిల కాంగ్రెస్ వదిలిన బాణం అని అన్నారు. టీడీపీ, జనసేన జెండాల కలయిక స్థిరత్వం, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పని చేస్తుందన్నారు. 136 స్థానాలతో మిత్రమ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని... 21 ఎంపీ స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకు సీట్లు మార్చినంత మాత్రాన ప్రజలు ఓట్లు వేయరన్నారు. 175 సీట్లు గెలుస్తామని చెప్పి ఇప్పుడు భయపడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు అద్భుతంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. బూతుల మినిస్టర్లు, బూతుల యూనివర్సిటీ కుప్పకూలిపోయే రోజులు దగ్గరలో ఉన్నాయని పృథ్వీరాజ్ వ్యాఖ్యలు చేశారు.



## ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ శకటం

రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల తోడ్పాటుతో ఈ శకటం అతి స్వల్ప సమయంలో ఏర్పాటుకు మార్గం సులభమైనది. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్య కాంక్ష : తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వం — జయ జయహే తెలంగాణ బ్రిటిష్ వలస పాలనలో జరిగిన ఆర్థిక, పరిపాలనా పరమైన దోపిడీ ప్రతీ భారతీయుడి జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఈ చీకటి యుగంలో ఎదురైన చేదు అనుభవాల పాఠాలను సవాలుగా తీసుకొని బ్రిటిష్ బానిసత్వపు సంకెళ్లను తెంచి స్వాతంత్రం, సార్వభౌమాధికారం కోసం అనేక ఉద్యమాలకు దారితీశాయి.

తెలంగాణ లోనూ కొమరంభీం, రాంజీ గోండ్, చాకలి ఐలమ్మగా పిలుచుకొనే చిట్యాల ఐలమ్మ వంటి సాధారణ వ్యక్తుల వీరోచితమైన పోరాటాలు ఈ ప్రాంత సామాన్య ప్రజల జీవితాలపై అత్యంత ప్రభావాన్ని చూపాయి. వీరి పోరాటాలు జానపద కళలు, సాహిత్యంలోనూ ప్రతిబింబించాయి.

20వ శతాబ్దం ప్రారంభంలో ఈ విప్లవకారులు స్వయం పాలన, ప్రజల ప్రజాస్వామ్య (లోక్ తంత్ర) పునరుద్ధరణ, మా భూమిలో మా రాజ్యం అంటూ చేసిన వీరోచిత పోరాటాలు ఇక్కడి పౌర సమాజానికి ఒక అద్భుతమైన ప్రజాస్వామ్య పోరాట వారసత్వాన్ని అందించింది.


ఆదివాసీ గిరిజనుల స్వేచ్ఛ, గౌరవం, హక్కుల కోసం కొమరంభీం, రాంజీ గోండ్‌లు పోరాటాలు చేశారు. వారి లక్ష్య సాధన కోసం జరిపిన పోరాట స్ఫూర్తిని సమాజంలో కల్పించడానికి తమదైన పద్ధతుల్లో గెరిల్లా యుద్ధ వ్యూహాలను అవలంబించారు, "జల్, జంగల్, జమీన్" (నీరు, అటవీ, భూమి) అనే నినాదాలతో పోరాటాలు చేశారు.

రైతులు, రైతు కూలీల పై భూస్వాములు చేసిన దోపిడీ కి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మగా పిలువబడే చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటం అమోఘమైనది. అచంచల సంకల్పంతో, అట్టడుగు వర్గాల తోడ్పాటుతో భూస్వాములను ఎదుర్కోవడం ద్వారా సామాన్య గ్రామీణులలో అవసరమైన ధైర్యాన్ని కల్పించింది. మహిళా సాధికారత, ఆత్మ విశ్వాసం, ధైర్యానికి ప్రతిరూపంగా చిట్యాల ఐలమ్మ నిలిచింది.

ఈ వీరోచిత పోరాట యోధుల త్యాగాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ప్రస్తుత సమాజంలో అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు, అందరికి సమ న్యాయం అందేందుకు ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాలు పునాదులు వేసాయి. సామాజిక, ఆర్థిక న్యాయం, గౌరవనీయమైన జీవనం, అవకాశాల కల్పన, వ్యక్తిగత గౌరవాలు పెంపొందించేలా చేశాయి.

సమకాలీన కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామసభలు, గ్రామ పంచాయితీల ఏర్పాటుకు దారితీసింది. గిరిజనులకు అధికారాలను అందించింది. "జల్, జంగల్ జమీన్" నినాదం ద్వారా అట్టడుగు వర్గాల భూములకు రక్షణ కల్పించడం జరిగింది.

ఈ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి అట్టడుగు వర్గాల్లో ప్రజాస్వామ్య విలువలను కొనసాగించేలా తెలంగాణా ప్రభుత్వ నిబద్ధతకు ఈ శకటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.



## బాబుకు బ్యాడ్ లక్.. చేతులెత్తేసిన పీకే..!!

రావాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న ఎంతోమంది పార్టీలతో కలుపుకొని ముందుకు వెళుతున్నటీ టిడిపి నేత చంద్రబాబు నాయుడుకు ఒక బ్యాడ్ న్యూస్ అని చెప్పవచ్చు.

అదేమిటంటే పొలిటికల్ ఎనలిస్ట్ ప్రశాంత్ కిషోర్ సైతం గత కొద్ది రోజుల క్రితం సంప్రదించినట్లుగా వార్తలు వినిపించాయి.నారా లోకేష్ తో స్వయంగా కలిసి రావడంతో టిడిపి తో పీకే పని చేయబోతున్నట్లు పలువురు నాయకులు తెలియజేశారు. కానీ ఇదంతా కేవలం ఉట్టిదే అంటూ తేలిపోయింది.. ఇటీవల ఒక ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన ప్రశాంత్ మాట్లాడుతూ ఆంధ్రాలో టిడిపి కోసం పనిచేయడం లేదంటూ డైరెక్టుగా తెలియజేశారు. చంద్రబాబుతో భేటీ కేవలం తమకు ఉన్న ఫ్రెండ్షిప్ ద్వారానే ఒక కామన్ మ్యాన్ గా ఆయనని కలిశానని తెలియజేశారు.

చంద్రబాబును ఎట్టి పరిస్థితుల్లో ఒకసారి కలవాలని పట్టు పడడం వల్లే విజయవాడకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. 2019 ఎన్నికలలో తాను వైసీపీ పార్టీ కోసమే పనిచేశానని ఏపీ ఎన్నికలలో ఏ రకంగా కూడా తాను జోక్యం చేసుకోలేదంటూ కూడా తెలియజేశారు. ప్రశాంత్ కిషోర్ చేసిన ఈ కామెంట్లకు సంబంధించి సోషల్ మీడియాలో కూడా ఒక వీడియో వైరల్ గా మారుతుంది ఈ విషయం మాత్రం టిడిపి అధినేత చంద్రబాబుకు బ్యాడ్ లక్ అని కూడా పలువురు పొలిటికల్ నేతలు, ఎనలిస్ట్ లు తెలియజేస్తున్నారు. కానీ i-pac సమస్త మాత్రం ఏపీ సీఎం అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నామని అందుకు తగ్గట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు.

## హైదరాబాద్ వాసులకు మరో గుడ్ న్యూస్..

అనేక మార్గాలను పరిశీలించారు. ప్రధానంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకూ మెట్రో విస్తరణకు చేపట్టాల్సిన పరిస్థితిపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

**నేరుగా ఎయిర్ పోర్టుకు...**

అయితే దావోస్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెట్రో అధికారులు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఫేజ్ 2 మెట్రో విస్తరణ రూట్ మ్యాప్ ను రేవంత్ కు అందించినట్లు తెలిసింది. నూతనంగా నాలుగు క్యారిడార్లలో ఈ మెట్రో నిర్మాణం పనులు చేపట్టాలని ఈ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. నాగోలు నుంచి శంషాబాద్ వరకూ వెళ్లే మెట్రో రైలు అతి పెద్ద లైన్ గా మారనుందని మెట్రో అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే దీనిపై ప్రభుత్వం ఆమోదం పొందాల్సి ఉంది.

**గత ప్రభుత్వం...**

గత ప్రభుత్వం కూడా శంషాబాద్ కు మెట్రో విస్తరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకూ మెట్రోను విస్తరిస్తామని చెప్పింది. అయితే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పాతబస్తీ మీదుగా మెట్రోను శంషాబాద్ కు తీసుకెళ్లేలా ప్లాన్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో కొత్తగా నాలుగు కారిడార్లకు సంబంధించి అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం మొత్తం 70 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించాల్సి ఉంటుంది.

**నాలుగు కారిడార్లలో...**

జూబ్లీ బస్టాండ్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా చంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు మెట్రో మార్గాన్ని పొడిగించవచ్చని సూచించారు. అలాగే ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్ నుమా వరకూ మరొకటి, ఫలక్ నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకూ ఇంకొకటి, నాగోలు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకూ వేరొకటి మార్గాలతో నివేదికను మెట్రో అధికారులు రేవంత్ రెడ్డికి ఇచ్చినట్లు తెలిసింది. ఈ నాలుగింటిలో అత్యధికంగా నాగోలు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకూ 29 కిలోమీటర్ల మేర విస్తరించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపితే భాగ్యనగర వాసులకు ట్రాఫిక్ సమస్యల నుంచి మరింతగా బయటపడే అవకాశముంది.

## అమెజాన్ ప్రైమ్ లో 'సైంధవ్'

**తెలంగాణ వీణ , డైనమిక్ :** వెంకటేష్ కథానాయకుడిగా 'సైంధవ్' సినిమా తెరకెక్కింది. సంక్రాంతి పండగ కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వెంకట్ బోయినపల్లి నిర్మించిన ఈ సినిమాకి శైలేశ్ కొలను దర్శకత్వం వహించాడు. ఈ నెల 13వ తేదీన ఈ సినిమా థియేటర్లకు వచ్చింది. యాక్షన్ థ్రిల్లర్ కంటెంట్ తో పండగ రోజుల్లో రావడం వలన ఆశించిన స్థాయిలో ఈ సినిమా ఆడియన్స్ కి కనెక్ట్ కాలేకపోయింది. అలాంటి ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కానుందనే టాక్ బలంగా వినిపిస్తోంది.

ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వారు 15 కోట్లతో దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. ఫిబ్రవరి చివరిలో ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయాలనుకున్నారట. అయితే ఆశించిన స్థాయికి ఈ సినిమా అందుకోకపోవడం వలన, ఫిబ్రవరి 2వ తేదీనగానీ .. 9వ తేదీన గాని స్ట్రీమింగ్ చేయవచ్చని అంటున్నారు. త్వరలోనే ఈ విషయంలో స్పష్టత రానుంది.తండ్రీ కూతుర్ల ఎమోషన్స్ కి సంబంధించిన కథ ఇది. అలాగే మాఫియాను టచ్ చేస్తూ నడిచే సినిమా ఇది. వెంకటేశ్ ఈ తరహా జోనర్లో చేయడం చాలా తక్కువనే చెప్పాలి. కెరియర్ పరంగా ఇది 75వ సినిమా. అందువల్లనే ఈ కంటెంట్ ను ఎంచుకున్నట్టుగా ఆయన చెప్పాడు. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమా ఎన్ని మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.

